## ప్రశ్న:

### "ఐక్యతకు హద్దు ఏమైనా ఉందా?"

## జవాబు:

"సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు! ఎంత మనోహరము!" (కీర్తన. 133:1). తగవులాడుకొననివారు "మంచి స్వభావం" కలిగియుంటారు (లూకా 2:14 చూడు). వారు ఒకరితో నొకరు "పోటీ" పడతారు (Gk.: *athleo*); పరుగు పందెంలో వారిలా (2 తిమోతి 2:5), అయితే వారు మూఢుల వితర్కాలకు, "జగడాలకు" పోరు (Gk.: *machomai*; 2 తిమోతి 2:24); సంఘర్షణతోకూడిన తత్వం ఎంతో వికారమయ్యింది, ఐక్యత ఎంతో రమ్యమయ్యింది గనుక కలిసి ఉండడానికి సిద్ధాంత సంబంధమైన అడ్డంకులేవీ అక్కరలేదని కొందరంటారు.

### సిద్ధాంతం అక్కరలేదా?

కొన్ని మత సంబంధమైన లేక తత్వశాస్త్రాలలో ఉండే సిద్ధాంతమేమంటే, ఏ సిద్ధాంతపు పట్టింపులేదు. ఒక విశాలమైన గొడుగు క్రింద, అతిదేవతాభక్తి, ఏక దేవతావాదము, నాస్తికత్వము యొక్క సహవాసము అంగీకరింపబడుతోంది. ఇస్లాం ఎంత న్యాయ మయిందిగా ఎంచబడుతుందో బౌద్ధమతంకూడా అంతే న్యాయమయిందిగా పరిగణింప బడుతోంది, అది తిరిగి క్రొత్త నిబంధన క్రైస్తవ్యంతో సమతుల్యంగా ఎంచబడుతుంది. ఈలాటి తత్వాన్ని అంగీకరించేవారు, క్రైస్తవ్యమొక్కటే సత్యమైన మార్గం అనేవారిని సహింపులేని మూఢ భక్తులుగా చిత్రిస్తారు.

### యేసు యొక్క దైవత్వం మాత్రమేనా?

ఏదియెలాగున్నా, యేసు యొక్క మతం అన్నిటివంటిది కాదని, ఆయన ద్వారా తప్ప తండ్రియొద్దకు ఎవరూ వెళ్లలేరని (యోహాను 14:6) చెప్పే కొందరున్నారు. ఇది ప్రత్యేకింపబడిన గొడుగైయుండి, యేసుయొక్క దైవత్వాన్ని గూర్చిన బోధ ఉంటే చాలు, ఎన్ని రకాలైన సిద్ధాంతాలున్నా అది తనలో చేర్చుకొంటుంది. "ఎవడైనా యేసును ప్రభువుగా ఒప్పుకొంటే చాలు, అతడు నా సహోదరుడు, మా సహవాసం నిజమైనది" అని కొందరు బైబిలు విశ్వాసులు అంటారు. క్రీస్తు దైవత్వంతో పాటు ఏదైనా సిద్ధాంతం అవసరం అని అంటే మాత్రం వారు సహించలేరు.

## తప్పుచేసే సువార్తికులా?

సిద్ధాంతపరంగా తప్పులో ఉన్న కొందరు సువార్తికులతో ఏకమైయుండాలనే వాంఛ మార్కు 9:38–40ని అపార్థం చేయడం జరిగింది:

> అంతట యోహాను – బోధకుడా, ఒకడు నీ పేరట దయ్యములను వెళ్లగొట్టుట చూచితివిు; వాడు మనలను వెంబడించువాడు కాడు గనుక వానిని ఆటంకపరచితిమని చెప్పెను. అందుకు– యేసు వానిని ఆటంకపరచకుడి; నా పేరట అద్భుతము చేసి నన్ను చులకనగా నిందింపగల వాడెవడును లేడు; మనకు విరోధికానివాడు మన పక్షముగా నున్నవాడే.

ఐక్యత అనే ప్రశస్తమైన పేరును బట్టి, మత శాఖల పాస్టర్లను, తప్పు సువార్త ప్రసంగీకులను అంగీకరించడం సరియా? మార్కు 9లో దయ్యాలను వెళ్లగొట్టుచున్న వ్యక్తిని వ్యక్తిగతంగా యోహాను ఎరుగనంత మాత్రాన, అతడు అబద్ధ బోధకుడని అర్థం కాదు. దానికి భిన్నంగా, ప్రభువైన యేసు ఆ మనిషిని అంగీకరించాడు, అబద్ధ బోధకుని ప్రభువు అంగీకరించడని మనకు తెలుసు (మత్తయి 7:15–23 చూడు). ఆ మనిషి నిజంగా దయ్యాలను యేసు నామమున వెళ్లగొట్టుతున్నాడు, అది ఏ వంచకుడును చేయలేని పని (అపొ. 19:13–16 చూడు). ఈ సందర్భంలో, మత శాఖల పాస్టర్లను, తప్పుడు సువార్త బోధకులను ప్రభువైన యేసు అంగీకరించారని చెప్పడం, యింకా అనేకమైన లేఖన భాగాలను రద్దుపరచడమే ఔతుంది: మత్తయి 15:13, 14; యోహాను 8:32; రోమా 16:17; 1 థెస్స. 5:21, 22; గలతీ. 1:6–9; ఎఫెసీ. 4:1–7; 2 పేతురు 2:1, 2; 1 యోహాను 4:1; 2 యోహాను 9–11; 2 తిమోతి 4:1–5.

## అపొస్తలుల బోధ

ప్రభువైన యేసు యొక్క దైవత్వాన్ని మించి కొంత సిద్ధాంతం అవసరమని యోహాను 12:48 సూచిస్తుంది: "నన్ను నిరాకరించి, నా మాటలను అంగీకరింపనివానికి తీర్పు తీర్చువాడొకడు కలడు; నేను చెప్పిన మాటయే అంత్యదినమందు వానికి తీర్పు తీర్చును." ప్రభువు పలికిన ఈ మాటలలో బంధించుట, విప్పుటయని ఆయన తన అపొస్తలుల కిచ్చిన అధికారం చేర్చబడింది (మత్తయి 18:18). అపొస్తలులను చేర్చుకొంటే, క్రీస్తును ఆయన తండ్రిని చేర్చుకొనినట్టే (మత్తయి 10:40). అపొస్తలులను నిరాకరించడం, క్రీస్తును ఆయన తండ్రిని నిరాకరించినట్టే (లూకా 10:16). ఆది క్రైస్తవులు క్రీస్తుయొక్క దైవత్వాన్ని మాత్రమేగాక, అపొస్తలుల బోధను సహితము విశ్వసించారు (అపొ. 2:36, 42).

క్రీస్తుకు నమ్మకత్వము మరియు క్రీస్తునందు ఏకత్వము అనేవి "యేసు ప్రభువని" ఒప్పుకొనడం కంటే ఎక్కువ ఆవశ్యకతను కల్గిస్తుంది. "నేను చెప్పిన మాట ప్రకారము మీరు చేయక ప్రభువా, ప్రభువా అని నన్ను పిలుచుట ఎందుకు?" అని ప్రభువే ప్రశ్నించారు (లూకా 6:46). ప్రపంచ పునర్జననమందు తన పండ్రెండుమంది అపొస్తలులు అధికార సంబంధమైన తన పండ్రెండు సింహాసనాల మీద ఆసీనులై యుంటారని ఆయనే తెలియ జేశారు (అది పెంతెకొస్తు దినము, క్రీ.శ. 30నుండి యుగాంతంవరకు). పైగా, వారి

జీవితాంతములవరకు మాత్రమే కాదు - యుగ సమాప్తివరకు కూడా ఆయన వారితో ఉంటానని వాగ్దానం చేశాడు (మత్తయి 28:20). వారు బోధించిన ఏ సిద్ధాంతమైన సత్యము-వారు బోధింపని ఏ సిద్ధాంతమైనా తప్పుడుదే (1 యోహాను 4:6). రక్షణ సంకల్పాన్ని గూర్చి గాని, సంఘం పేరును గూర్చి గాని, ఆరాధన విధానం గూర్చి గాని, జీవిత విధానం గూర్చి గాని రాజీపడ గోరినట్టయితే, నిజానికి, క్రీస్తుకు నమ్మకస్థుడని చెప్ప వీలుపడదు.

## ముగింపు

క్రొత్త నిబంధన బోధించేదేదైనా, నిజమైన శిష్యత్వానికి అత్యవసరమైన భాగమై యుంటుంది. క్రీస్తునందు ఐక్యతను ఒకడు ఎంత అధికంగా వాంఛిస్తున్నాడు అనేదాని మీదనే గాని, జనులందరిని అతడు ఎంతగా ప్రేమిస్తున్నాడనే దాని మీద కాదు గాని, క్రొత్త నిబంధనలోని ఇరవై ఏడు రచనల మీద ఆధారపడియుంటుంది.

## భవిషత్ నిర్ణయాన్ని గూర్చిన బైబిలు దృక్పథమేమి?

## (రోమా 9:6-16; ఎఫెసీ. 1:4, 5, 11)

దేవుడు పక్షపాతి కాడు (అక్షరార్థంగా గ్రీకులో, "ముఖాన్ని అంగీకరించేవాడు కాడు"; అపొ. 10:34, 35; రోమా 2:11 చూడు), మరియు ప్రతివాడును తన్ను గూర్చి లెక్క చెప్పవలసియుంటాడు (రోమా 14:12). గనుక, బైబిలు భవిష్యత్ నిర్ణయం వ్యక్తులకు గాక శీలానికి సంబంధించినదై యుండాలి.

రోమా 9ని చూడు. నిజమైన ఇశ్రాయేలీయులు శరీర సంబంధమైన యూదులు కాదని 6వ వచనం అంటుంది (మత్తయి 3:9), కాని ఎవరి హృదయాలు సరిగా ఉన్నాయో వారేననియు (రోమా 2:29), దేవుని చిత్తాన్ని ఎవరు జరిగిస్తారో వారేననియు (రోమా 2:23; యాకోబు 1:22లను చూడు) చెప్తుతోంది. 7నుండి 9 వచనాలవరకు, అబ్రాహాము యొక్క నిజమైన సంతతి విశ్వాసపు అడుగుజాడలలో నడుచుకొనేవారేనని (రోమా 4:12), అంటే ఇస్సాకేగాని, ఇష్మాయేలు కాదని పౌలు తెలియజేశాడు. 11వ వచనంలో, యాకోబు, ఏశావులు ఏలాటి శీలం కలిగియుంటారో దేవుడు ముందుగా ఎరుగగలిగాడే గాని, దాన్ని ఆయన ముందుగా నిర్ణయించలేదని మనం కనుగొంటాం. వారే తమ సొంత శీలాలను రూపొందించుకున్నారు, మరియు (దేవుడు తన భవిష్యత్ జ్ఞానాన్ని ఆధారం చేసికొని) జీవితంలో వారి స్థానాలను గూర్చిన ప్లానును సిద్ధపరచాడు.

దేవుడు ఎవరిని ద్వేషించేవాడు కాదని 13వ వచనం తెలుపుతోంది (యోహాను 3:16 చూడు). అయితే ఒకడు తన కార్యాలవలన దేవుని దయను కోల్పోయాడన్న భావంతో "ద్వేషించితిని" అనే ప్రయోగం చేయబడింది. ఘనతకు ఉపయోగింపబడే పాత్రలెవరో దేవుడు తన భవిష్యత్ జ్ఞానంవలన తెలిసికొంటారు. అయినా, ఘనత కొరకు ఉపయోగింప

బడే పాత్రలను దేవుడు నిర్ణయించడు; దాని విషయమై ప్రతి ఒక్కడు తనకు తానే నిర్ణయించుకుంటాడు. గనుక, "ఎవడైనను వీటిలో చేరక తన్ను తాను పవిత్రపరచుకొనినయెడల వాడు పరిశుద్ధపరచబడి, యజమానుడు వాడుకొనుటకు అర్హమై ప్రతి సత్కార్యమునకు సిద్ధపరచబడి, ఘనత నిమిత్తమైన పాత్రయై యుండును" (2 తిమోతి 2:21). స్వార్థపరుడై దేవునికి అవిధేయుడైయుండ ఒకడు కోరుకొనినప్పుడు, అతడేమై యుండబోతాడో దేవుడు ముందుగా ఎరుగుతాడు; దుష్టుడైన ఫరో దేవుని ఉద్దేశాలను ఎలా నెరవేర్చాడో, అలాగు ఆయన్ను సేవించడానికి వాడు చోటు కలిగియుంటాడు (17వ. వచనం చూడు).

దేవుని భవిష్యత్ నిర్ణయాన్ని బట్టి గాక, క్రీస్తును గూర్చిన మానవ ఎరుకమీద వాని రక్షణ ఆధారపడియుంటుంది (యోహాను 6:44; రోమా 10:1, 2). దుష్టుడైన నరుడు మునికోలలకు ఎంతగా ఎదురు తన్నినా (అపో. 26:14 చూడు), దేవుని నిత్య తీర్మానాలను వాడు మార్చలేడు. తనకు విధేయులైన వారిపై దేవుని కనికరం ఉంటుంది, మరియు ఆయన అవిధేయులైనవారిని శిక్షిస్తాడు (కీర్తన. 103:17, 18; రోమా 2:4-11). దేవుని ఆరాధించగోరేవాడు యిష్టపడాలి (ప్రకటన 22:17), ఆయన సంకల్పం ప్రకారం పరుగెత్తాలి (1 కొరింథీ. 9:24-26).

క్రీస్తునందు దేవుడు ఎలాటి మనుష్యులను అంగీకరిస్తాడో దాని విషయమై ఆయన జగత్తు పునాది వేయబడకమునుపే తీర్మానించుకొని, వారు పరిశుద్ధులును, నిర్దోషులునై యుండవలెనని నిర్ణయించుకొన్నట్టు (ఎఫెసీ. 1:4) బయలుపరచుతోంది. ఈలాటి గుణగణాలు తన ప్రజలకు ఉండాలని ముందుగా నిర్ణయించాడు, కాని, తన్ను పరిశుద్ధునిగా నిలుపుకొనడం నిర్దోషిగా ఉండడం (ఫిలిప్పీ. 2:14, 15), ప్రేమతో మసలు కొనడం (1 థెస్స. 4:9, 10) అనేది తన సొంత యిష్టం మీద ఆధారపడి యుంటుంది (1 పేతురు 1:16).

క్రీస్తును అంగీకరించే వారిని దేవుడు తన కుమారులనుగా స్వీకరించడానికి ముందుగా నిర్ణయించుకున్నాడు (ఎఫెసీ. 1:5). క్రీస్తునందు ఉన్నవారు, పరిశుద్ధులు, నిర్దోషులు, ప్రేమగలవారైయుండి, దత్తపుత్రులుగా, స్వాస్థ్యముగలవారై యుంటారు (ఎఫెసీ. 1:11). ఆ స్వాస్థ్యము షరత్తులపై ఆధారపడి ఉంటుంది. అయినా, వాగ్దానం పొందిన ఆ ఎఫెస్సీయులే దాన్ని పోగొట్టుకునే అవకాశమున్నట్టు హెచ్చరింపబడ్డారు (ప్రకటన 2:5) - వారు మారుమనస్సు పొంది మొదటి దైవ క్రియలకు మరలకయున్నట్టయితే.